## జీడికల్ ఆలయంలో ఘనంగా గోదా కల్యాణం


ఆలయంలో గోదాకల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

లింగాలఘనపురం/జఫర్‌గఢ్, జనవరి 13 : మండలంలోని జీడికల్ ఆలయంలో సోమవారం గోదా కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గత నెల 16 నుంచి ధనుర్మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ గోదా-రంగనాథుల కల్యాణం నిర్వహించడం ఆచారంగా వస్తోంది. పూజారులు ముడుంబై భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యుల అధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలె నరసింహమూర్తి, ఈవో చిందం వంశీ, సిబ్బంది కొండబోయిన భరత్‌కుమార్ ,మల్లేశం, శంకర్ డైరెక్టర్లు మొటికె శ్రీశైలం, తుపాకుల వెంకటేశ్, ఉడుగుల వెంకన్న పాల్గొన్నారు. మరోవైపు జఫర్‌గఢ్ మండలం కూనూరులోని రంగనాథస్వామి ఆలయంలో అర్చకులు గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.


జనగామలోని వీవర్స్‌కాలనీలో ముగ్గుల పోటీలు


దేవరుప్పులలో భోగి మంటలు వేసిన స్థానికులు


దర్దేపల్లిలో గంగిరెద్దుల వారి విన్యాసాలు


సాగరంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

# రంగురంగుల ముగ్గులు.. గంగిరెద్దుల విన్యాసాలు

- జిల్లా వ్యాప్తంగా భోగి సంబురాలు
- ఘనంగా సంక్రాంతి వేడుకలు

జనగామ, జనవరి 13 (నమస్తే తెలంగాణ) : ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు.. అందులో గొబ్బెమ్మలు.. నవ ధాన్యాలతో అలంకరణలు.. మరోవైపు గంగిరెద్దుల విన్యాసాలు, భోగిమంటలతో వాడవాడలా సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో సోమవారం భోగి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకోనున్నారు. మహిళలు సామూహిక నోములు, వ్రతాలు నోచుకునేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు చిన్నాపెద్దా తేడా లేకుండా ఎక్కడ చూసినా పతంగులతో సందడి చేశారు. పిండి వంటలు, స్వీట్లు చేసుకొని ఆరగించారు. వరుస సెలవులతో జనగామ రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడాయి. బాణాపురం శ్రీ వెంకటేశ్వరాలయం, చెన్నకేశవాలయం, హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.

**వీవర్స్‌కాలనీలో ముగ్గుల పోటీలు..**

జిల్లా కేంద్రంలోని వీవర్స్‌కాలనీలో పిల్లలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. 11, 12 వార్డుల నుంచి 81 మంది పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. ప్రథమ బహుమతిగా రెండు వెండి మణిక్యాలను వంగ ఉషశ్రీ, ద్వితీయ బహుమతి వెండి కుంకుమ భరణిని న్యారం సాత్విక, తృతీయ బహుమతిగా వెండి చైన్ కుడికాలు భవ్యశ్రీ గెలుపొందారు. పోటీల్లో పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బానుక శివరాజ్ యాదవ్, నాయకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, వంగ యుగేందర్, బత్తిని వెంకటేష్, బొంతపల్లి నాగరాజు, బిట్ల చిన్న, బత్తిని శివ, కొండ శ్రీనివాస్, కొండ కిరణ్ , పళ్ళ శ్రీనివాస్, బొంతపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.


జనగామలో క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులిస్తున్న కౌన్సిలర్ అనిత


భోగి మంటలు వేసిన స్థానికులు

**యువతకు క్రికెట్ క్రీడలు..**

సంక్రాంతి పండుగ సందర్భంగా 17వ వార్డు శ్రీ ఆంజనేయ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. కౌన్సిలర్ జక్కుల అనిత ప్రెస్టన్ మైదానంలో పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. వార్డు అధ్యక్షులు ఎండీ కమాలుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ యువత ఐకమత్యం చాటేలా క్రమం తప్పకుండా ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బేజాడి కేశవులు, కూరపాటి రాజచంద్ర, కందుల రాజు, మాటూరి శ్రీను, పండుగ సాయి, నిమ్మ రాకేశ్, కానుగంటి లక్ష్మణ్, చిగురు నవీన్, మార్క ప్రవీణ్, చింతకింది నరేశ్, సులేఘం రాఘవేందర్, రాఘవుల మహేశ్, అమురి నరేశ్, చిలుకమారి మణి, రాజేందర్ రెడ్డి, రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా వ్యాప్తంగా భోగి సంబురాలు**

దేవరుప్పు/పాలకుర్తి/నర్మెట/బచ్చన్నపేట/ లింగాల ఘనపురం/తరిగొప్పుల/జఫర్‌గఢ్, జనవరి 13 : సంక్రాంతి పర్వదినం సందర్భంగా దేవరుప్పుల, పాలకుర్తి, బచ్చన్నపేట మండలాల్లో భోగి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తెల్లవారుజామున గ్రామాల్లోని వీధుల్లో ప్రజలు భోగి మంటలు వేసి సంక్రాంతి గీతాలు ఆలపించారు. మహిళలు ఇళ్ల ముందు ముగ్గులతో అలంకరించి, గొబ్బెమ్మలను పెట్టారు. ఆడబిడ్డలు పిండి వంటల తయారీ లో, చిన్నారులు పతంగుల ఆటలో నిమగ్నం కాగా, గంగిరెద్దుల వారి విన్యాసాలు ఆకట్టుకున్నాయి. నర్మెట మండల కేంద్రంతోపాటు హన్మంతాపూర్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులుగా చీరెలను అందించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ సర్పంచ్‌లు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, పగడాల విజయ నర్సయ్య, యువజన సంఘం ఉపాధ్యక్షుడు శేఖర్ పాల్గొన్నారు. లింగాలఘనపురం మండల ప్రజలకు తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తరిగొప్పుల మండల ప్రజలకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జఫర్‌గఢ్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు అతిథులు బహుమతులను పంపిణీ చేశారు.

**యువత క్రీడల్లో రాణించాలి : సీఐ**

లింగాలఘనపురం : యువత క్రీడల్లో రాణించి పుట్టిన ఊరికి, జిల్లాకు పేరు తీసుకురావాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. క్రీడలతో క్రమశిక్షణ అలవడడంతో పాటు పోటీతత్వం పెరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సమానం గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.


హన్మంతాపూర్‌లో విజేతలకు బహుమతులందజేస్తున్న నర్మెట మాజీ ఎంపీపీ గోవర్ధన్, యూత్ నాయకులు


లింగాలఘనపురంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు




నర్మెట మండలం వెల్దండ, దేవరుప్పులలో వేసిన ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెడుతున్న మహిళలు

## క్రీడాకారులు ఆటల్లో నైపుణ్యం పెంచుకోవాలి

**సంక్రాంతి క్రీడల్లో అధికారులు, నాయకులు**

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 13 : క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుని ఆటల్లో రాణించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పగూడెంలో డీవైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ముగింపు సభలో కనకారెడ్డి మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా ఇప్పగూడెంలో సంక్రాంతి సందర్భంగా క్రీడలు నిర్వహించడం హర్షణీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు బడ్జెట్‌లో సరైనరీతిలో నిధులు కేటాయించడం లేదని కనకారెడ్డి ఆరోపించారు. క్రీడాకారులకు గ్రామ స్థాయిలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, మండల కార్యదర్శి మునిగెల రమేశ్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు తోడంగల ఐలయ్య, గట్ల మల్లారెడ్డి, కుర్ర ఉప్పలయ్య, మంద మహేందర్, కత్తుల రాజు, డీవైఎఫ్ఐ ప్రజానాట్యమండలి గ్రామ కార్యదర్శులు నీరటి సంపత్, లింగబోయిన శ్రీకాంత్, నాయకులు పిట్టల నరేందర్, నెలమంచ రాంరెడ్డి, వంగపండ్ల సోమయ్య, రామగోని సతీశ్, పోలాసు కిష్టయ్య, లింగనబోయిన రాజు. దాసరి కొమురయ్య, గొడిశాల యాదగిరి, చట్ల రాజు పాల్గొన్నారు.


జఫర్‌గఢ్‌లో పోటీలను ప్రారంభిస్తున్న మణికంఠ


సీతారాంపురంలో బహుమతులిస్తున్న సీఐ

**క్రీడలతో స్నేహభావం..**

జఫర్‌గఢ్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని మండల కేంద్రానికి చెందిన వ్యాపార వేత్త బజ్జూరి మణికంఠ అన్నారు. సోమవారం జఫర్‌గఢ్‌లో వారి తండ్రి బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ పోటీల్లో 30 జట్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. విజేత జట్టుకు నగదు బహుమతి రూ.15,116, రన్నరప్‌కు రూ.10116 అందిస్తున్నట్లు తెలిపారు.

**గ్రామాల అభివృద్ధిపై యువత దృష్టి పెట్టాలి : సీఐ**

దేవరుప్పుల : గ్రామాల అభివృద్ధికి, సేవాకార్యక్రమాలపై యువత దృష్టి పెట్టాలని పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని సీతారాంపురంలో హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుకల్లో విజేతలకు సీఐ మహేందర్ రెడ్డితో పాటు, రిటైర్డ్ కల్నల్, ప్రముఖ వైద్యుడు భిక్షపతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నివారణకు యువతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఈఎంఆర్‌సీ డైరెక్టర్, సీనియర్ జర్నలిస్ట్ రఘుపతి, ట్రస్ట్ చైర్మన్ అంబటి అయాకన్న, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సతీశ్, కోశాధికారి అవుల రాజు, వైస్ చైర్మన్లు పుప్పాల విష్ణు, హనుమాజీ, కార్యదర్శి పొరండ్ల మహేందర్, సురేశ్‌బాబు, బస్వ వెంకన్న, బస్వ మల్లేశ్, రెడ్డిరాజుల రమేశ్, వరికెల రతన్ పాల్గొన్నారు.

## త్వరలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీ : కడియం


విజేతలకు బహుమతులిస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 13 : యువతకు అన్ని రంగాల్లో ప్రోత్సా హం అందించడంతోపాటు క్రీడల కోసం రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చాగల్లులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో భాగంగా సోమవారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. రంగారెడ్డికి చెందిన జ్యోతి క్లబ్ టీం మొదటి బహుమతి రూ.50 వేలు, జనగామకు రెండో బహుమతి రూ.40 వేలు, మూడో బహుమతి హైదరాబాద్‌కు చెందిన నవశక్తి క్లబ్‌కు రూ.30 వేలు, ఐదో బహుమతి మండలంలోని పాంనూర్ జట్టుకు రూ.15 వేలు, ఆరవ బహుమతి చాగల్లు స్వాగత్ యూత్ రూ.10 వేలు గెలుచుకోగా వారికి నగదు బహుమతులను అందించారు. ఏసీపీ భీంశర్మ, నాయకులు శిరీష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మంద రమేశ్, గన్ను నర్సింహులు, పల్లె రవి, స్వాగత్ యూత్ అధ్యక్షుడు కూన రాజు, ప్రధాన కార్యదర్శి కూన రమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

**గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి వారి న్యాయస్థానమున, జనగామ వద్ద**

E.P. No. 8 of 2014
in O.S. No. 108 of 2009

దిగువ వారి మధ్య
ఎ. జంగయ్య ...డిక్రీ హోల్డర్/ వాది
మరియు
1) బుర్రెడ్డి రవీందర్ రెడ్డి
2) బుర్రెడ్డి మల్లారెడ్డి ...జడ్జిమెంట్ డెబ్టర్స్ / ప్రతివాదులు

**స్థిరాస్థి వేలం ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, పైన తెలిపిన డిక్రీ అమలు దరఖాస్తు దాఖలా ననుసరించి ఈ దిగువ షెడ్యూలులో వివరించిన స్థిరాస్థి జడ్జిమెంట్ డెబ్టర్లకు చెందినది. వ్యాజ్యము ఓ.యస్. నెం. 108 ఆఫ్ 2009 లోని డిక్రీని అమలుపరిచి డిక్రీ హోల్డర్ బాకీ, వడ్డీ మరియు కోర్టు ఖర్చులు వసూలు చేయు క్రమములో పై కోర్టువారు తేది 03-02-2025 ఉదయం గం. 11-00లకు కోర్టు -ఆవరణలో బహిరంగ వేలము ద్వారా అమ్ముటకు ఉత్తర్వులు జారీ చేసినారు. కావున ఆసక్తిగల కొనుగోలుదారులు పైన తెలిపిన కోర్టువారి ఆవరణ యందు, పైన తెలిపిన సమయమునకు హాజరు అయి సదరు వేలములో పాల్గొనగలరు..

షెడ్యూలు: జనగామ (వరంగల్) జిల్లా, లింగాలఘణపురం మండలం మరియు గ్రామము పరిధిలోగల సర్వే నెం.239 మరియు 242 లలోని వ్యవసాయభూమి విస్తీర్ణం ఎ.7-13 గుంటలు, దీని మొత్తం మార్కెట్ విలువ డిక్రీ హోల్డర్ ప్రకారముగా రూ.20,00,000/- (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) మరియు హద్దులు: తూర్పు: రోడ్డు. పడమర: బి. శంకరయ్య గారి భూమి, ఉత్తరం: యం. గోపాల్ గారి భూమి, దక్షిణం: డి. ఇస్తారి గారి భూమి.

//న్యాయస్థానం ఆదేశం మేరకు//
ఇట్లు: వి. రాంగోపాల్ న్యాయవాది
జనగామ - సెల్:9849091133

## గౌడ కులస్తులు అభివృద్ధి చెందాలి

జఫర్‌గఢ్, జనవరి 13 : గౌడ కులస్తులు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించాలని గౌడ గోపా మండల అధ్యక్షుడు పట్టపూరి విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి సుభాశ్, మేడిపల్లి శ్రీనివాస్, కొడిమాల సురేశ్, ధోరీ శ్రీధర్, సాంబరాజు, రాకేశ్, రంజిత్ పాల్గొన్నారు.

## మంద జగన్నాథం మృతి దళితులకు తీరని లోటు

జనగామ చౌరస్తా, జనవరి 13 : నాగర్ కర్నూలు మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ నేత మంద జగన్నాథం మృతి మాదిగ జాతికి తీరని లోటు అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దివంగత ఎంపీ మంద జగన్నాథం చిత్రపటానికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపేందర్ మాట్లాడుతూ అణగారిన మాదిగ జాతిలో ఉన్నత విద్యావంతుడిగా, ప్రజాప్రతినిధిగానే అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగన్నాథం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కిశోర్, డాక్టర్ కరుణాకర్ రాజు, రవి, భాస్కర్, నగేశ్, సోమరాజు, ప్రశాంత్, రాము, సురేశ్, మధు, రాజు, లావణ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ వెల్లడి**


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 13 : ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పది గంటల ప్రాంతంలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సీఐ వేణు, ఎస్సై రమేశ్ సిబ్బందింతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన ఉడుత హరీశ్ ఆటోలో వెళ్తుండగా వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు చూపాలని పోలీసులు కోరారు. హరీశ్ పొంతన లేని సమాధానం చెప్పిన అనంతరం నేరాలను ఒప్పుకున్నాడు. చోరీ చేసిన ఆటోతోపాటు ఆరు బైకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. వాహనాల విలువ సుమారు రూ.5.10 లక్షలు ఉంటుందన్నారు. నిందితుడిని పట్టుకున్న ఏసీపీ భీంశర్మ, సీఐ వేణు, ఎస్సైలు వినయ్, రమేశ్, కానిస్టేబుళ్లు జీ కుమారస్వామి, ఏకాం బ్రం, గౌస్ పాషా, రాఘవేందర్‌ను ఆయన అభినందించారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ చేతన్ నితిన్

జనగామ చౌరస్తా, జనవరి 13 : జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన యువకుడి హత్య కేసు ను అర్బన్ పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా ఛేదించారు. నిందుతుల్లో స్థానిక ధర్మకంచ ఏరియాకు చెందిన గాండ్ల సం పత్, ఎండీ హైదర్‌తో పాటు వెంకన్నకుంటకు చెందిన మార్క లక్ష్మణ్‌ను అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం జనగామ ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఏఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లాకు చెందిన బానోత్ వెంకన్న (35) జనగామ రైల్వే స్టేషన్‌లో కోతులను ఆడిస్తూ భిక్షాటన చేసేవాడు. రైలు కిందపడి చనిపోయిన మృతదేహాలను బయటకు తీసి జీఆర్పీ పోలీసులకు అప్పగిస్తూ వచ్చే డబ్బులతో జీవనం సాగించేవాడు. 15 ఏళ్ల క్రితం జనగామకు వచ్చిన వెంకన్నకు ఆరు నెలల క్రితం స్థానిక ధర్మకంచ ఏరియాకు చెందిన గాండ్ల సంపత్‌కు మధ్య గొడవ జరిగి పరస్పరదాడికి పాల్పడ్డారు. దీనిని మనసులో పెట్టుకున్న సంపత్ ఆగ్రహంతో ఈ నెల 11వ తేదీన వినాయక బార్ అండ్ రెస్టారెంట్‌లో మద్యం తాగడానికి వచ్చిన వెంకన్నను చూసి మాట్లాడాడు. స్నేహితులు హైదర్, లక్ష్మణ్‌తో కలిసి బార్‌లో మద్యం సేవించిన అనంతరం వెంకన్నతో గొడవపడ్డారు. అనంతర బండ రాయి, కర్రతో దాడి చేయడంతోపాటు బీర్ సీసాలతో పొడిచి వెంకన్నను హతమార్చారు. శవాన్ని ఎవరూ గుర్తు పట్టకుండా బార్ దగ్గర పార్క్ చేసిన బైక్‌లోని పెట్రోల్‌ను వెంకన్న మృతదేహంపై పోసి నిప్పంటించారు. హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు గుర్తించినట్లు ఏఎస్పీ చేతన్‌నితిన్ వెల్లడించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన నర్మెట సీఐ (జనగామ ఇన్‌చార్జి) అబ్బయ్యతో పాటు ఎస్సైలు చెన్నకేశవులు, రాజేశ్ కుమార్, సిబ్బంది అరవింద్, మహేందర్, రామకృష్ణ, ప్రవీణ్, రాజేశ్, జితేందర్‌ను ఆయన అభినందించారు. నిందితులను జనగామ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలిస్తామన్నారు.

## ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు

జనగామ చౌరస్తా, జనవరి 13 : లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. జోన్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు మాట్లాడుతూ సమాజంలోని అవసరార్థులకు సరైన సమయంలో సహాయం అందించడానికి లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థను స్థాపించిన మహోన్నత మానవతావాది మెల్విన్ జోన్స్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు రఘు, శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, ప్రభాకర్‌రావు, రవిందర్, నర్సిరెడ్డి, శివరామకృష్ణ, నర్సింహులు, రంజిత్ కుమార్, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నవీన్ కుమార్, మహేశ్వర్‌రావు పాల్గొన్నారు.

దేవరుప్పల మండల రైతులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
Makar Sankranti
మండల రైతులు పాడిపంటలు, పసిడిరాశులతో తులదూగాలని ఆకాంక్షిస్తూ..
సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ..
శ్రీ అనంతరామా రైస్ ఇండస్ట్రీస్
గ్రా॥ గొల్లపల్లి, మం॥ దేవరుప్పల, జి॥ జనగామ.
మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలతో..
బుక్క రామయ్య-అనంతలక్ష్మి
బుక్క సత్యనారాయణ, బుక్క శ్రీధర్

సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు
Makar Sankranti
రైతులు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని..
పాడిపంటలతో, పశుసంతతితో ఆర్థిక వృద్ధి చెందాలని, సుఖశాంతులతో ఉండాలని కోరుతూ
సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు..
లక్ష్మీ శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీస్
గ్రా॥ ధర్మగడ్డ తండా, మం॥ దేవరుప్పుల, జి॥ జనగామ.

సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు
Makar Sankranti



రైతులు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని..
పాడిపంటలతో, పశుసంతతితో ఆర్థిక వృద్ధి చెందాలని, సుఖశాంతులతో ఉండాలని కోరుతూ
సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు..
ఉత్తలూరి అనిల్‌బాబు
మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్,
మండలం : జఫర్‌గడ్, జిల్లా: జనగామ

సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు



చిదురాల సుమన్
ఎంపీడీఓ జఫర్‌గడ్
రైతులు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని..
పాడిపంటలతో, పశుసంతతితో ఆర్థిక వృద్ధి చెందాలని, సుఖశాంతులతో ఉండాలని కోరుతూ
సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు..
మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం మరియు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు,
మండలం : జఫర్‌గడ్, జి॥ జనగామ

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565